నవతెలంగాణ
మెదక్
1
మంగళవారం | 26 నవంబర్ 2024 | www.navatelangana.com

డ్రగ్స్ కేసులో ఇద్దరికీ ఐదేళ్లు జైలు శిక్ష

రూ.25000 చొప్పున జరిమానా



నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రగ్స్ కేసులో ఇద్దరికీ ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 25000 వేల చొప్పున జరిమానాను సోమవారం విధిస్తూ సంగారెడ్డి జిల్లా న్యాయ మూర్తి సోమవారం రోజున తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. 2016లో పటాన్చెరువు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఓపియం అమ్మకాలు జరుపుతూ పటాన్‌చెరువుకు చెందిన గొల్ల రమణ, రవీందర్ యాదవ్‌లు పట్టుబడ్డారు. దాంతో వారిపై సీఐ రఘు నాథరెడ్డి కేసు నమోదు చేశారు. 2016లో నమోదైన ఈ కేసులో సంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి సోమవారం రోజున నిందితులిద్దరికీ ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడిం చారు. డ్రగ్స్ కేసులో నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు చేపట్టినటువంటి ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలా సన్ రెడ్డి, సంగారెడ్డి మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ అభినందించారు.

కలెక్టరేట్‌లో కార్తీక వనభోజనాలు

ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టర్‌లోని ఫ్రీడమ్ పార్కులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. డీఆర్డీఏ పిడి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రెయినీ కలెక్టర్ మనోజ్ లు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కార్తీక వనభోజనాలలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొని భోజనం చేశారు. ఉద్యోగుల్లో స్నేహభావం పెంపొందడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు పుల్కల్ ఉమ్మడి మండలంలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-చౌటకూర్

ఉమ్మడి పుల్కల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన చేయనున్నారు. నేడు 11:00 గంటలకు పుల్కల్ మండలంలోని కోడూరు చౌరస్తా రోడ్డు నుంచి కొండారెడ్డిపల్లి చౌరస్తా వరకు రోడ్డు(వయా బొమ్మారెడ్డిగూడెం) నిర్మాణానికి 4.69 కోట్ల నిధులతో కోడూరు చౌరస్తా రోడ్డు వద్ద శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో చౌటకుర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ, పుల్కల్ మండల్ అధ్యక్షులు దుర్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొననున్నారు.

అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా గల సర్వే నంబర్ 374/1లోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని.. వాటిని వెంటనే నిలిపివేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం బోర్డు అడ్వైజరి కమిటీ మెంబర్ ప్రసాది రవిశంకర్, బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు నాయి కోటి రమేష్, కసిని వాసు, నాగరాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మండలంలోని సక్రనాయక్ తాండా ప్రాథమిక పాఠశాలను ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. విద్యారులకు అడిగి విద్య భోదన గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలని.. పాఠశాలకు సకాలంలో రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచాలన్నారు. సమస్యలు ఉంటే పై అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట పండరి రెడ్డి సిద్ధారెడ్డిలు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం, మొగుడంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు సోమవారం అందజేశారు. పలువురు లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,23,000 విలువ గల చెక్కులను పార్టీ మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్‌లతో కలిసి పంపిణీ చేశారు.

అనుమతి లేని అంతస్తుల నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనుమతులకు మించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంద్రేశం గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ హెచ్చరించారు. మండలంలోని ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధిలో గల వివిధ కాలనీలలో అనుమతులకు మించి నిర్మించిన అంతస్తులను సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణదారులకు నోటీసులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరిన్ని కూల్చివేతలు చేపట్టడం జరుగుతుందన్నారు.

హత్నూరలో చెకుముకి పోటీ



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి చెకుముకి పోటీ లు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విద్యారు ్థల్లో మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదన్నారు. సైన్స్ సంబరాలు భాగంగా టాలెంట్ టిప్స్, చెకుముకి హత్నూర మండల వనరుల కేంద్రంలో మండల స్థాయి పోటీ నిర్వహిం చినట్టు చెప్పారు. ఈ టెస్టులో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లలకు చెందిన 85 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఇంచార్జ్ ఎండి గౌస్ ఉద్దీన్ తెలిపా రు. ఈ చెకుముకి పోటీలకు స్పాన్సర్ ఏవిఆర్ ఫౌండేషన్ కాసాల మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డిలు ఇవ్వడం జరిగిందన్నారు.

మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగిం చాలని తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికా రత-మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలి జెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్య తను ఎత్తిచూపారు. మానసిక కుంగుబాటుకు సంబ ంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకు లు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాష ణలను ప్రారంభించాలని, స్వీయ-హాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిప రమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇద్దరికీ స్వీయ-సంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను రాహుల్ వివరించారు.



డంపింగ్ యార్డ్‌ లేక..

కంపు కొడుతున్న సంగారెడ్డి

- 2 లక్షల జనాభా...నిత్యం 50 మెట్రిక్ టన్నుల చెత్త
- 2017లో డంపింగ్ యార్డ్‌కు రూ.50 కోట్లు
- మూడు మండలాల్లో స్థానికుల వ్యతిరేకత
- పసల్వాదిలో పెడితే ఒప్పుకోమంటున్న స్థానికులు
- డంపింగ్ యార్డ్‌లేక రోడ్లు, మురికి కాల్వల్లో చెత్త
- కంపు దుర్గందంతో ప్రజల తిప్పలు...చిత్తశుద్ధిలేని పాలకులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మహానగరానికి కూతవెట్టు దూరంలో రెండు జాతీయ రహదారుల మధ్య ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాకు జిల్లా కేంద్రంగా ఉన్న సంగారెడ్డి పట్టణం చెత్త దుర్గంధపు కంపుతో కొట్టుమిట్టాడుతోంది. పారిశ్రామిక, విద్య, వైద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్న సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెత్త డంపింగ్ యార్డ్ లేని దుస్థితి. ముందు చూపులేకి పాలకుల నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది ప్రజలు చెత్త సమస్యను ఎదుర్కొవాల్సి వస్తుంది. వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల్ని కంపెనీలకు కట్టబెట్టిన పాలకులు చెత్త డంపింగ్ యార్డ్‌కు మాత్రం పట్టుమని పదెకరాల భూమిని కేటాయించలేక పోయారు. సమీప గ్రామాల్లో చెత్త పోస్తే సహించేది లేదంటూ స్థానికులు ఆందోళన చేయాల్సి వస్తుంది. ఇప్పటికే పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్యపు విష కోరల్లో చిక్కిన ప్రజలకు చెత్త దుర్గంధం ముప్పును తెచ్చి పెట్టొదంటూ సమీప ప్రాంతాల ప్రజలు వేడుకుంటున్నారు.

అతివేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న సంగారెడ్డి జిల్లా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు మెండుగా నిలుస్తోంది. పటాన్‌చెరు లాంటి ప్రాంతం మినీ ఇండియాగా పేరుగాంచింది. ఐఐటీ హైదరాబాద్, ఐదారు ఇంటర్నేషన్ స్కూల్స్, నాలుగు మెడికల్ కళాశాలలతో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో భారీ, మధ్యతరహా పరిశ్రమలు రావడంతో పట్టణీకరణ పెరుగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండడం, ప్రస్తుతం ప్రత్యేక జిల్లాగా ఉండడంతో ఉద్యోగులు భారీ సంఖ్యలో నివాసముంటున్నారు. సంగారెడ్డి పట్టణ జనాభా 2 లక్షలకు మించిపోయింది. 38 వార్డులతో సంగారెడ్డి మున్సిపాలిటీ విస్తరించి ఉంది. నగర పాలక సంస్థగా విస్తరించేందుకు అవకాశాలున్నందున ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు కూడా చేసింది. 30 వేలకు పైగా బిల్డింగ్‌లున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు ఎంఎన్ఆర్ ప్రయివేట్ మెడికల్ కళాశాల, పదుల సంఖ్యలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులున్నాయి. వందల సంఖ్యలో విద్యా సంస్థలున్నాయి. పట్టణంలో రోజుకు 50 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది.

డంపింగ్ యార్డ్‌కు స్థల సమస్య

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాటు చుట్టుపక్కల పట్టణాన్ని ఆనుకుని ఉన్న సమీప గ్రామల్లో నిత్యం సేకరించే చెత్తను వేసేందుకు అవసరమైన డింపింగ్ యార్డ్ లేక లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డింపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేయడంతో 2017లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను మంజూరు చేసింది. రూ.50 కోట్ల నిధుల్ని కూడా మంజూరు చేసి విడుదల చేయడంతో అట్టి నిధులు బల్దియా ఎకౌంట్‌లో మూలుగుతున్నాయి. డంపింగ్ యార్డ్ కోసం పక్కనే ఉన్న కంది మండలంలోని చేర్యాల గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రహరీ నిర్మించే పనులు చేపట్టారు. తమ గ్రామంలో చెత్తపోసి తమ జీవితాల్ని ఆగం చేయొద్దంటూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో అక్కడ చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించారు. ఆ తర్వాత కొండాపూర్ మండలంలోని మల్కాపురం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని గుర్తించారు. అక్కడ కూడా స్థానికులు చెత్త డంపింగ్ పెట్టొద్దంటూ అభ్యంతరం తెలిపారు. దీంతో సంగారెడ్డి మండలంలోని పసల్వాది, దాసుగడ్డతండా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. కొన్ని రోజులుగా అక్కడ చెత్త వేసే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు అడ్డుకుంటున్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవ్వడంతో స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో స్థానిక డీఎస్పీ సత్తయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీసులతో వెళ్లి డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. స్థానికులతో చర్చించారు. పోలీసు బలగాలను మోపి తమ ఊర్లో చెత్త డంపింగ్ యార్డ్ పెడితే సహించేది లేదంటూ స్థానికులు భారీగా ఊరేగింపుగా కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు.

ముందు చూపులేని పాలకులు... చెత్త కంపుతో ప్రజల తిప్పలు

ఎప్పటి నుంచో జిల్లా కేంద్రంగా ఉన్న సంగారెడ్డిలో చెత్త డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసేందుకు పాలకులు పూనుకోలేదు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, వాణిజ్య, వ్యాపార సంస్థలు విస్తరించకముందు చుట్టుపక్కల ప్రాంతాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములుండేవి. ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న భూముల్ని సేకరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంలో చిత్తశుద్ధి చూపకపోవడం వల్ల భూ సేకరణ పెద్ద సమస్యగా మారింది. కొన్నేళ్లుగా డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం వల్ల రోజువారిగా సేకరించే చెత్తను రోడ్ల వెంట, డ్రైయినేజీ కాల్వల్లో పోస్తున్నారు. రాత్రి పూట తీసుకెళ్లి దూర ప్రాంతాల్లో పారబోస్తున్నారు. ముఖ్యంగా సంగారెడ్డి పట్టణ శివారులో ఉన్న పసల్వాది, హనుమాన్‌నగర్, ఇరిగిపల్లి, కంది ప్రాంతాల్లో చెత్త పోస్తున్నారు. బొబ్బిలికుంట, మహబూబ్‌సాగర్ చెర్వు కట్టల వెంట కూడా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ముఖ్యంగా ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నుంచి వెలువడే మెడికో వ్యర్థాలు, చికెన్, మటన్, ఫిష్ మార్కెట్ వ్యర్థాలు, తడి, పొడి చెత్త 50 మెట్రిక్ టన్నుల వరకు సేకరిస్తున్నారు. అంత మొత్తంలోని చెత్తను ఎక్కడ పోయాలో తెల్వక మున్సిపాలిటీ సిబ్బంది ట్రాక్టర్లు, భారీ వాహనాల్లో సేకరిస్తూ దూరంగా తీసుకెళ్లి రోడ్ల వెంట పారబోస్తున్నారు. ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయడం వల్ల దుర్గంధపు కంపు వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ పెట్టొద్దు:



కృష్ణ, మాజీ వార్డు మెంబర్, పసల్వాది

పట్టణ చెత్తంతా తెచ్చి మా ఊర్లో పోస్తే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయి. ఇప్పటికే కాలుష్యంతో బాధపడుతున్నాం. డంపింగ్ యార్డ్ పెడితే రాత్రింబవళ్లు దుర్గందం వస్తది. చెత్త కుప్పల్లోంచి వచ్చే వాసన, దుమ్ము పొగ వల్ల స్థానికంగా నివాసం ఉండలేని పరిస్థితి ఏర్పడుద్ది. ఇప్పటికే డంపింగ్ యార్డ్ పెట్టొదంటూ అనేక సార్లు అధికారులకు విన్నవించాం. అయినా అధికారులు పోలీసులతో బెదిరించి డంపింగ్ యార్డ్ పెట్టాలని చూస్తున్నారు. డంపింగ్ యార్డ్ పెడితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

మా ఊరు ఒల్లకాడు చేయొద్దు:



పట్నం మాణిక్యం, డీసీసీబీ వైస్ చైర్మన్

చెత్తను తెచ్చిపోసి మా ఊరిని ఒల్లకాడు చేయొద్దని విన్నవిస్తున్నాం. చెత్త పోయడం వల్ల దుర్వాసన, పొగ, కాలుష్య సమస్యలతో పాటు వర్షాలకు ఆ వ్యర్థాలు కొట్టుకపోయి పంట పొలాలు కూడా పాడవుతాయి. జిల్లా కేంద్రానికి కూత పెట్టుదూరంలో ఉన్న పసల్వాదిలో డంపింగ్ యార్డ్ పెట్టొద్దు. నివాస ప్రాంతాలకు దూరంగా డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కలెక్టర్‌కు విన్నవించాం. అయినా దౌర్జన్యం చేస్తే ప్రజలు ఉద్యమించాల్సి వస్తది.

కలెక్టరేట్ సీపీఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

ఘటనపై ట్రాన్స్‌కో,అగ్నిమాపక శాఖలను విచారణకు ఆదేశించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో గల సీపీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్టు స్థానిక అధికారులు వివరించారు. కాగా ఈ విషయం తెలియగానే కలెక్టర్ క్రాంతి వల్లూరు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్స్‌కో, అగ్నిమాపక శాఖలను ఆదేశించారు. ఘటనకు సంబంధించి అందు బాట ఎలో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రా న్స్కో, అగ్నిమాపకశాఖకు సూచించారు. కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునః సమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-చౌటకూర్

సంగారెడ్డిలో జనవరి 25నుంచి 28 వరకు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులో గల సీబీఏల్ పరిశ్రమలో 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు-కార్మికులపై ప్రభావం' అనే అంశంపై కార్మికులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని.. అందుకు పోరాటమే మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కనీస వేతనం రూ.26,000 వెంటనే ఇవ్వాలన్నారు. నిత్యవసర ధరలు తగ్గించాలని కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకుని.. పోరాడి తెచ్చుకున్న చట్టాలను కాపాడాలని కోరారు. అందుకోసమే తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) మహాసభలు నిర్వహిస్తున్నామని.. కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అలాగే పెద్ద ఎత్తున విరాళాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, సీబీఐ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న రావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, పర్మనెంట్ కాంట్రాక్టు ఆఫీసర్లు తదతరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహానికి సహకరించండి

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్‌లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డికి కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు చేయుటకు సహకరించాలని, గౌడ సంఘ భవనకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఈత తాటి చెట్ల పెంపకం కోసం 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలన్నారు. లేని యెడల కొనిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాపన్న విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు చేసే విధంగా కృషి చేద్దామని గౌడ కులస్తుల గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, నారాయణఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహ గౌడ్, అధ్యక్షులు భూమా గౌడ్, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసనలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-జోగిపేట

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు(మంగళవారం) చేపట్టబోయే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను హరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను హరించారని.. వెంటనే ఆ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తూ గిట్టుబాటు ధర కల్పించాల న్నారు. ఉపాధి హామీని పటిష్ఠంగా అమలు చేస్తూ 200 రోజుల పని దినం కల్పించాలని.. రోజుకు రూ.600 వేత నం ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్‌లతో నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, నాయకులు ప్రభాకర్, రాములు, మానయ్య, సురేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

ఇండ్లు లేని నిరుపేదలకు తొలి దశలో మంజూరు

పైలెట్ ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు వేగం పెంచాలని, ఇల్లు లేని నిరుపేదలకు తొలి దశలో ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర హౌసింగ్ సెక్రటరీ జ్యోతి పకాష్ అన్నారు. సోమవారం మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి రాష్ట్ర హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం లింగ్‌సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. లింగ్‌సాన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని, తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ పిఆర్ నరసింహులు, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తహశీల్దార్ సింధూ రేణుక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

మత్స్యకారుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేశ్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత్స్యకారులు, ఫిషరీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సుమారు 38 వేల చేపపిల్లలను ఓల్డ్ రామచంద్రా పురంలోని రాయసముద్రం చెరువులో విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల వారికి చేయూతనిచ్చేందుకు వివిధ పథకాలు, కార్యక్రమాలను చేపట్టిందన్నారు. వారితో టౌన్ అధ్యక్షు లు ఈశ్వర్ కపూర్, మవీన్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, నవీన్ గౌడ్, పీటర్, శామ్యూల్ వినయ్, కావలి నగేష్, శ్రీరాములు, ఎల్లర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ తనిఖీలు

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాధురి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గల భోజనశాల, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ అందించే భోజనం రుచికరంగా ఉండాలని, మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతీరోజు శుభ్రమైన, తాజా కూరగాయలను మరియు గుడ్లను వడ్డించాలని తెలిపారు. గోడౌన్‌లో ఉన్న సివిల్ సప్లై బియ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమా,జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్.శంకర్, సివిల్ సప్లై డిఎం కొండలరావు, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మధుకర్ రావు, సిఆర్పి రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-అమీన్‌పూర్



నూతన ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ ఆలయం పనులకు సోమవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవచింతన ద్వారా మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200కు పైగా దేవాలయాలు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న బస్టాండ్



- ఎక్కడి చెత్తా అక్కడే..
- దుర్గంధం వెదజల్లుతున్న మరుగుదొడ్లు
- డ్రయినేజీ వ్యవస్థ సరిగాలేక మురుగునీటి నిల్వ
- బస్టాండ్‌లోకి ప్రవేశిస్తూనే ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- అధ్వానంగా సంగారెడ్డి బస్టాండ్ ప్రాంగణం

> పేరుకే సంగారెడ్డి జిల్లా కేంద్రం.. అభివృద్ధిలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం. ప్రభుత్వాలు మారినా.. అధికారులు మారినా సంగారెడ్డి అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది. ముఖ్యంగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ చెత్తా చెదారంతో నిండి కంపు కొడుతున్నది. మరుగుదొడ్లు దుర్వాసన కొడుతుండ దంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. బస్ డిపో వద్ద కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు.. స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రం నుంచి నిత్యం వేలమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా కేంద్రాలతోపాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే రహదారులు ఉండడంతో సంగారెడ్డి మీదుగా పెద్ద ఎత్తున ప్రయాణాలు సాగుతుంటాయి. అయితే ప్రయాణీకులు రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ.. బస్టాండ్‌లో మాత్రం కనీస సౌకర్యాలు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వల్ల బస్టాండ్‌లోకి ప్రవేశిస్తూనే ముక్కు మూసుకుని లోపలికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. బస్టాండ్ వద్ద మరుగుదొడ్లలో నీరు నిండి భరించలేని దుర్వాసన వస్తున్నదని ప్రయాణీకులు వాపోతున్నారు. సెప్టిక్ ట్యాంక్ లోపలికి మరుగుదొడ్డి నీళ్లు పోకుండా బయటికి రావడంతో ఈ దుర్గందం వస్తున్నది. మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్‌కు మరమ్మతులు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. బస్టాండ్ ప్రాంగణం అంత ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండి ఉన్నది. పేరుకే స్వచ్ఛభారత్.. స్వచ్ఛ తెలంగాణ అని చెబుతున్నారు తప్పా.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ ఎండిగా సజనార్ ఐఏఎస్ వచ్చిన తరాృత ఎన్నో మార్పులు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. ఆర్టీసీ డిఎం, జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కేంద్రంలో ఉన్న డిపోను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ మరోమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మెరుగైన సదుపాయాలు కల్పించాలి



బస్టాండ్‌లో సరైన పరిశుభ్రత, పారిశుధ్య సమస్యలు పరిష్కరించి.. మెరుగైన సదుపాయాలు కల్పించాలి. ఇరవై ఏండ్ల క్రితం నిర్మించిన మరుగుదొడ్లు.. నిర్వహణా లోపం కారణంగా శిథిలావస్థకు వచ్చాయి. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రయాణికులు బస్టాండ్‌లో కూర్చునే సౌకర్యాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌ను ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

– శ్రీధర్ మహేంద్ర, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు

బస్టాండ్‌లను ఆధునీకరించాలి



జిల్లా కేంద్రంలో ఉన్న కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ ఆధునికరించాలి. నిత్యం వేలమంది ప్రయాణకులు సాగిస్తున్నా.. బస్టాండ్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది. మంచినీరు సౌకర్యం కల్పించాలి. మూత్రశాలలు మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలి.

ఎం.యాదగిరి, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి

ఆర్టీసీ యాజమాన్యం విఫలం..



నిత్యం వేలమంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ యాజమాన్యం పూర్తిగా విఫలం చెందింది. బస్టాండ్ వస్తుంటే దుర్వాసనతో ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిగ్గా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యానికి సైతం గురై అవకాశం ఉంది. కాబట్టి మూత్రశాలలు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలి. చెత్త చెదారం లేకుండా చూడాలి. కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ మరమ్మతులు చేసి ఆధునికరించాలి.

– లక్ష్మి, న్యాయవాది

ట్రెయినీ కలెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రాజేష్ సిబ్బందితో కలిసి ట్రెయినీ కలెక్టర్ మనోజ్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. నెల రోజులపాటు అందోల్ మండలంలో శిక్షణ పూర్తిచేసుకుని వెళ్తున్నందున ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు విష్ణుసాగర్, సూపరింటెంట్ అశోక్, ఎంఈఓ కృష్ణ, ఎంపీ ఓ నారాయణ, ఏపీవో అర్చన, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శించిన మాజీ డీజీపీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయాన్ని మాజీ డిజిపి దినేష్ రెడ్డి సోమవారం రోజున కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు ఉన్నారు.

సర్దార్ ఖురేషి మృతి తీరని లోటు

నవతెలంగాణ-జహీరాబాద్



ఈద్గా కమిటీ మాజీప్రెసిడెంట్, సంఘ సేవకులు, నాయకులు జమీల్ తండ్రి సర్దార్ ఖురేషి మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సోమవారం మృతుని ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటుగా మాజీ పట్టణ అధ్యక్షులు మోహిఉద్దీన్, యాకూబ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, వార్డ్ అధ్యక్షులు జలీల్, యువ నాయకులు మూర్తుజ, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంఘం మండలంలోని జునేగావ్ గ్రామంలో సోమవారం జరిగిన బోయిని రవి నూతన గృహప్రవేశ వేడుకలో అలాగే వారి కుమార్తె, కుమారుల నూతన వస్త్రాధారణ మహోత్సవంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ,గోపాల్ రెడ్డి, వీరన్న పాటిల్, లక్ష్మణ్ యాదవ్, అనిల్, రాజేశ్వర్, నాగేష్ గౌడ్, నర్సింహా ముదిరాజ్, సంగారెడ్డి, చెంగల్ జైపాల్, రమేష్ గౌడ్, నాగేష్, ఎన్.దత్తు, ఎన్.సంఘమేశ్వర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన సాబాబేగంకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.23,500 చెక్కును మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం లబ్దిదారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ భూపాల్, అజా మాజీ సర్పంచ్ విజయ్, పార్టీ గ్రామాధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పటేల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు వాడొద్దని అవగాహన



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎట్టి పరిస్థితుల్లోనూ పొగాకు ఉత్పత్తులను వాడొద్దని పొగాకు నియంత్రన అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి మిర్జాపూర్ (బి) ప్రభుత్వాసుపత్రిలో, న్యాల్‌కల్, చాల్కి, ముఖ్య చౌరస్తాలో ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలో ధూమపానం నిషేధం అతిక్రమిస్తే జరిమానాతో రెండేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. 18 ఏండ్లలోపు పిల్లలకు ధూమపానం అమ్ముతుండగా రూ.200 జరిమానా విధించారు. 18 ఏండ్ల పిల్లలకు పొగాకు అమ్మడం నిషేధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుపెన్ చక్రవర్తి, సూపర్వైజర్ మల్లికార్జున్, చండీ దేవి, శ్రీనివాస్, కిరణ్ వైదల్ సిబ్బంది ఉన్నారు.

మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-జోగిపేట



మున్సిపాల్టీ నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మున్సిపాల్టీ భవన నిర్మాణం కోసం పురాతన తహశీల్దార్ నివాస గృహ స్థలాన్ని ఎంపిక చేశారు. భవనానికి ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ సంజీవరెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి .శంకర్, రంగ సురేష్, కోరబోయిన నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జానకమ్మ రఘునాథ స్వామి వార్ల ఊరేగింపు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి జాతరలో భాగంగా సోమవారం ఉత్సవ విగ్రహాలను నరసింహారావు కులకర్ణి గృహం నుంచి గాంధీచౌక్ మీదుగా సిద్ధాపూర్‌గౌని గుండా గుండం బావి వరకు కోలాటాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం 11 గంటలకు.. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. సదాశి వపేట భజన భక్త బృందం వారు తెల్లవారుజామున వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రజాపాలన.. విజయోత్సవాలపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-జోగిపేట

కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డీపీఆర్ఓ) ఆదేశాలతో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం-2, టీం లీడర్ కొమ్ముల శేఖర్ గౌడ్, ఎనమిది మంది కళాకారుల బృందం సోమవారం అందోల్, జోగిపేట మున్సిపాల్టీలోని క్లాక్ టవర్, బసవేశ్వర చౌక్, డబుల్ బెడ్ రూం దగ్గరలో ప్రజా పాలన విజయోత్సవాలు.. కళాయాత్ర పైన ఆరు గ్యారెంటీ ల పైన కళ ప్రదర్శనలు నిర్వహించారు. జోగుపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ దుర్గేష్ లు హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళా కారులు టీం లీడర్ శేఖర్ గౌడ్, మదన్ సింగ్, రవీందర్, రాజు, ఆగమయ్య, సాయిలు, శశిప్రియా, స్వప్న, కళాకారులు పాల్గొన్నారు.

గర్భిణీ మహిళకు రక్తదానం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణీ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం పడింది. ఈ విషయాన్ని బంగారు కృష్ణకు ఫోన్ ద్వారా బాధితురాలి కుటుంబ సభ్యుడు తెలియ జేశాడు. ఆయన వెంటనే కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కి ఫోన్ చేయగా.. ఆయన మొహమ్మద్‌కి ఫోన్ చేసి ఓ నెగిటివ్ రక్త దానం చేయాలని విజ్ఞప్తి చేశాడు. మొహమ్మద్ వెంటనే స్పందించి.. రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణ దానంతో సమానం అన్నారు. మొహమ్మద్‌ను సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ అభినందించారు. ఆపద సమయంలో రక్తదానం చేసిన మొహమ్మద్ భాయ్‌కి కుటుంబ సభ్యులు రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట



నవతెలంగాణ-అమీన్‌పూర్

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో లక్ష యాభై వేల చేపపిల్లలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలతో మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కొల్లూరి చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, నర్సింగ్ రావు ఫిషరీస్ ఏడీ సంగారెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొల్లూరి యాదగిరి, సీనియర్ నాయకులు, గజ్జల కృష్ణ, మనే రవీందర్,సీతయ్య, రత్నాల యాదయ్య, దశరథ్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజోల్‌లో 'గ్రామీణ అనుభవ' కార్యక్రమం

నవతెలంగాణ-జహీరాబాద్



గ్రామాలపై విద్యార్థులకు అవగాహన కోసం పిఆర్ఎ భాగస్వామ్య 'గ్రామీణ అనుభవ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కెవికె శాస్త్రవేత్త శైలజ అన్నారు. మండలంలోని రంజోల్ గ్రామంలో మల్లారెడ్డి ఉద్యాన కళాశాల విద్యార్థినులు సోమవారం.. వివిధ రంగులను ఉపయోగించి చిత్రించిన గ్రామ పటం.. ప్రభుత్వ భవనాలు, మందిరాలు, మజీద్, చర్చ్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, రైతు వేదిక, పాఠశాలు, పాలిటెక్నిక్ కళాశాలలు, వాగులు, ఎర్ర నేలలు, రేగడి నేలలు, పాటి మట్టి నేలలు, అక్కడ సాగు అయ్యే పంటలు, గ్రామంలో గల సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పటం ద్వారా రైతులకు వివరించారు. గత యాభై ఏళ్ల క్రితం గ్రామం ఏ విధంగా ఉండేది.. ఇప్పటికీ ఎలాంటి మార్పు వచ్చిందనే వివరాలను రైతుల నుంచి అడిగి తెలుసుకొన్నారు. గతనెల రోజుల నుంచి వారికి కేటాయించిన రైతు పొలాలకు వెళ్లి సాగు మెలుకువలు నేర్చుకొంటున్నారు. స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు ప్రియాంక, విద్యార్థినులు పూజిత, ప్రీతి, అలేఖ్య, ప్రైసి, స్నేహిత ,వైష్ణవి గ్రామ రైతులు సంజీవ రెడ్డి, వైజ్య నాథ్ ,భీమ శంకర, జితేందర్, రాములు, మనీష్, బద్రేశ్వర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి




నవతెలంగాణ-పటాన్‌చెరు

సంగారెడ్డిలో మొదటిసారిగా జరగబోతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. పటాన్ చెరు పట్టణంలో సోమవారం నిర్వహించిన అస్సాం కార్బన్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనవరి 25, 26 ,27, 28 తేదీల్లో సంగారెడ్డిలో మొదటిసారిగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ఆర్థికంగా సహకరించాలని కోరారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పట్టణాల నుండి నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలో రాబోయే కాలంలో చేయాల్సిన పోరాటల గురించి, ప్రజల సమస్యల గురించి చర్చించడం జరుగుతుం దన్నారు. కేంద్ర నాయకులు ప్రకాష్ కరత్ ,బీవీ రాఘవులు, ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. అలాగే జనవరి 25వ తేదీ నాడు సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నా మన్నారు. ఈ మహాసభలకు ఆర్థికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్, రాజేశ్వర్, జగదీష్, దార్య నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహాపడిపూజలో పాల్గొన్న కాటా శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని మాదారం గ్రామంలో గల కోలన్ అనంతరెడ్డి గార్డెన్స్‌లో కోలన్ చంద్రపాల్ రెడ్డి నేతృతంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమానికి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్‌లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్, పలువురు అయ్యప్ప భక్తులు నాయకులు, రాజు, నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికి చెకుముకి టెస్ట్‌లు





నవతెలంగాణ-జోగిపేట, జహీరాబాద్

విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి, వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనేలా వారిని ప్రోత్సహించడానికి చెకుముకి టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని మండల విద్యాధికారితోపాటు, జన విజ్ఞాన వేదిక సభ్యులు అన్నారు. సమగ్ర శిక్ష తెలంగాణ, జన విజ్ఞాన వేదిక తెలంగాణ సంయుక్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబురాలను 2024లో భాగంగా అందోల్ ఎంపీడీవో కార్యాలయంలో, జహీరాబాద్‌లోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్‌లో మండల విద్యాధికారి బి.కృష్ణ, జహీరాబాద్‌లో యూనిట్ అధ్యక్షులు ఎం.రామచంద్రయ్య మాట్లాడుతూ.. ఇతర పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. జన విజ్ఞాన వేదిక సమాజంలోని మూఢనమ్మకాలు తొలిగించడంలో విశేష కృషి చేస్తున్నదన్నారు. అందోల్‌లో మండల పంచాయతీ అధికారి సోమా నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాయబోయే నీట్, ఇంజనీరింగ్ లాంటి పోటి పరీక్షలను ధీటుగా ఎదుర్కునేల పాఠశాల స్థాయి నుంచే తర్ఫీదు పొందాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు వి.మహేశ్ కుమార చారి మాట్లాడుతూ.. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలుఈ నెల 28న సంగారెడ్డిలో నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు హాజరవ్వాలన్నారు. జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సువర్ణ టీచర్ మాట్లాడుతూ.. ప్రజలు మూఢవిశ్వాసాల వలన తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నార. మూఢ విశ్వాలను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో అందోల్‌లో నిర్వాహకులు అల్లే.మహేందర్,వి. వీరేశం, వి ప్రసన్న కుమార చారి, యెన్. సంతోష్ కుమార్, బసంత్ రావ్, సంతోష్ కుమార్,బి మహేష్, జహీరాబాద్‌లో మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, జనవిజ్ఞాన వేదిక మాజీ అధ్యక్షుడు ఐ.ప్రతాప్‌కుమార్, అధ్యాపకులు నారాయణరెడ్డి, రాబర్ట్ లింకన్, ముకుండ్ తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ గురుకుల పాఠశాల విద్యార్థులకు మధుమేహం వ్యాధిపై జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మెన్, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రశాంత్ రెడ్డి.. మధుమేహం వ్యాధి లక్షణాలు, నివారణ జాగ్రత్తలను ఆయన విద్యార్థులకు వివరించారు. శారీరక శ్రమ తగ్గుదలతో మధుమేహం వచ్చే అవకాశం ఉందన్నారు. కళ్ళు మసకగా కనబడటం, బరువు తగ్గడం, ఎక్కువగా దాహం వేయడం లాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు నడక, యోగా వంటి వ్యాయామాలు చేయాలన్నారు. తగినంత నిద్రతో కూడా మధుమేహం నియంత్రణ చేయవచ్చన్నారు. మూడు నెలలకు ఒకసారి హెచ్‌బీఏ 1 సి పరీక్షలు చేయించుకొని చక్కర స్థాయిలను తెలుసుకోవచ్చు అన్నారు. మధుమేహం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కే. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోన్ చైర్మన్ తోట్ల రామకృష్ణ, క్లబ్ జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఏం. రాజు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.


నేటి నిరసనలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నేడు జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని మారేపల్లి గ్రామంలో కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకో వాలన్నారు. రైతులు పండించిన పంటకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ప్రకటించాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలకు పెంచాలని, రోజుకు 600 రూపాయలు ఇవ్వాలన్నారు. పని జరిగినచోట ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బాబురావు, రైతులు శివకుమార్, శేఖర్, సత్యానందం, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న పులిమామిడి రాజు



నవతెలంగాణ-సదాశివపేట

ఇస్మాయిల్‌ఖాన్ పేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం కందిగోని పాండి నూతన గృహ ప్రవేశ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా పాలొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పిట్టల రమేష్, మండల కన్వీనర్ గౌడిచెర్ల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడిగెపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అనుమతిలేని హెూల్ సేల్ షాప్ సీజ్

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న హెూల్ సెల్ షాప్ యాజమాన్యం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్-బోధన్ ప్రధాన రహదారి పక్కనే హెూల్ సెల్‌షాప్ యాజమాన్యం గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే రెండు నెలలుగా షాపు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ హెూల్ సేల్ షాప్‌ను తోగిట గ్రామపంచాయతీ కార్యదర్శి శారద సోమవారం సీజ్ చేశారు. మండల కేంద్రంలోని తొగిట గ్రామపంచాయతీ పరిధిలో విల్‌కట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో హెూల్ సెల్ షాప్‌ను యాజమాన్యం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొగిట పంచాయతీ పరిధిలో ఉన్న రాయిన్‌చెరు సమీపంలో గత రెండు నెలలుగా ట్రేడ్ లైసెన్స్ అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు నిత్యావసర సరుకులను విక్రయిస్తున్నారని, హెూల్ సెల్ దుకాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు లేకపోవడంతో దుకాణ యాజమాన్యానికి నోటీసులు అందించి, మూసి వేయించినట్లు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

మెదక్

మంగళవారం | 26 నవంబర్ 2024 | www.navatelangana.com

నవంబర్ 28న దుకాణ సముదాయాలకు బహిరంగ వేలం పాట



నవంబర్ 27న దరఖాస్తులకు చివరి తేదీ

మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి

నవతెలంగాణ తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్‌లోని దుకాణ సముదాయాలకు ఈ నెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. పట్టణంలోని పాత పురపాలక కార్యాలయం వద్దనున్న 5 దుకాణాలకు, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న 400 గజాల ఖాళీ స్థలానికి వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ నెల 27వ తేది సాయంత్రం 05:00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను నిర్ధారిత దరఖాస్తుతో పాటు జతచేసి ఇవ్వాలని కమిషనర్ తెలిపారు. ఆశావాహులు 28 వ తేది ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కమిషనర్ పాతూరు గణేష్ రెడి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

34 దరఖాస్తులు స్వీకరణ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు క్షేత్ర స్థాయిలో అర్జీదారుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, . జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి



ఆర్‌డిఓ రమాదేవి

నవతెలంగాణ-మెదక్

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఆర్‌డిఓ రమాదేవి ప్రజలను కోరారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఆర్డీవో కార్యాలయానికి తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు

మూడో వ్యక్తి ప్రమేయం ఉండవద్దు



జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యల పరిష్కారంలో మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా చూడాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా చూడాలని ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు

గుండెపోటుతో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యాజమాని మృతి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యాజమాని బక్కనగారి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతిచెందారు. కొన్ని సంవత్సరాలుగా తూప్రాన్‌లో వజ్ర బోర్ వెల్స్, ఆగ్రోస్ రైతు సేవా ఫర్టిలైజర్ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం జంగపల్లి గ్రామానికి చెందిన బక్కన్నగారి శ్రీనివాస్ రెడ్డి మృతి చెందడంతో తూప్రాన్ బోర్ వెల్స్ వ్యాపారులు సంతాపాన్ని ప్రకటించారు. శ్రీనివాస్ రెడ్డి కుమారుడు అమెరికాలో ఉండడంతో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అనారోగ్యంతో తూప్రాన్ లైన్ మెన్ మృతి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఉప్పరి వెంకటేశం అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించారు. శివ్వంపేట మండలం చండీ గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటేశం గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఉప్పరి వెంకటేశం అకస్మాత్తుగా మృతి చెందడంతో విద్యుత్ ఏఈ, లైన్‌మెన్‌లు, ఉద్యోగులు, చండీ గ్రామ, పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అర్ధరాత్రి సమయాల్లో అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను తీర్చడంలో కృషి చేసేవాడని ఉప్పరి వెంకటేశ చేసిన సేవలను ప్రజలు గుర్తు చేసుకున్నారు.

చిరుత పులి ఆనవాళ్లను పరిశీలించిన అటవీశాఖ అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అటవీలో చిరుత పులి ఆనవాళ్లను సోమవారం అటవీశాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి ఓం ప్రకాష్ మాట్లాడుతూ సంచరిస్తుందని ప్రచారం వైరల్ కావడంతో, గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారంతో చిరుత పులి తిరుగుతున్న ప్రదేశాలలో కాలి గుర్తులను, ఆనవాళ్లను పరిశీలించామన్నారు. చిరుత పులి ఆనవాళ్ళ ఏమి మాకు కనిపించలేదన్నారు.చిరుత పులి తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో చిరుత పులి కాలి ముద్రలను పరిశీలిస్తే,అవి ఎక్కడ కనిపించలేదన్నారు. త్వరలోనే మరొకసారి చిరుత పులి ఆనవాళ్లను పరిశీలిస్తామని తెలిపారు. అటవీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు,అడవిలో సంచరించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చిరుత పులి కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ లు చిరంజీవి, మౌనిక, చౌకి దారులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-నార్సింగి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని జెడ్పీహెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు మురళీమోహన్ అన్నారు. మెదక్ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు కనబరిచిన ఉత్తమ ప్రతిభ అభినంద నీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 వసతి గృహాల విద్యార్థులకు ఆదివారం మెదక్ పట్టణంలో క్రీడా పోటీలు నిర్వహించగా వాలీబాల్, రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నార్సింగి బీసీ హాస్టల్ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు, ఉత్తమ శిక్షణ అందించిన పిడి అశోక్ కుమార్‌కు, హాస్టల్ వార్డెన్ సుజాతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. క్రీడలతో దేహ దారుఢ్యంతో పాటు ఏకాగ్రత, సాధించాలన్న పట్టుదల పెరుగుతుందని తెలిపారు. క్రీడలలో రాణించిన వారికి స్పోర్ట్స్ కోటాలో మంచి భవిష్యత్తు ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని, అందుకు అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, రామకృష్ణ, వెంకటేశం, ప్రసాద్, లలిత, స్వామి, కిషన్, పుష్ప లత, మాధవి, సంతోష్ పాల్గొన్నారు.

హామీల అమలు మరచి..

కాలయాపన చేస్తున్న కాంగ్రెస్



- వికలాంగులకు రూ. 6 వేల ఫించన్ ఇవ్వాలి
- జీవో నెంబర్ 17ను రద్దు చేయాలి
- బ్యాక్ లాగ్ పోస్టులలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలి
- ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ముత్యాలు, కె.యశోద

నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పడి 12 నెలలు గడిచిన ఇప్పటి వరకు వికలాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఎన్ పి ఆర్‌డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ముత్యాలు, కె.యశోదలు విమర్శించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 51645 మంది మంది లబ్ధిదారులకు పెంచిన



పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా పింఛన్ కోసం 4685 మంది లబ్ధిదారులు సదరం క్యాంపు ద్వారా దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హామీని అమలు చేయాలని , రూ.6000 పింఛన్ వెంటనే ఇవ్వాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు అందరికీ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని, బ్యాక్ లాక్ పోస్టులలో వికలాంగులకు ఐదు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని కోరారు. వికలాంగులకు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపులో వికలాంగులకు సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో ర్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, కిష్టయ్య, చంద్రం, దుర్గా, స్వరూప, భాగ్య, శీను, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆక్కన్నపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-రామాయంపేట

మండల పరిధిలోని ఆక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2010-2011 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది. రామాయంపేట పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమ్మేళనం సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ మధురస్మృతులను పంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అనుభవాలను వివరిస్తూ, పూర్వ విద్యార్థుల జీవితాలలో అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధాన్యతను ప్రస్తావించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధరాములు మాట్లాడుతూ నాటి విద్యార్థులు, నేటి విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు తమ జీవితాలలో ప్రగతిని సాధించడం పాఠశాలకు గర్వకారణమన్నారు.



ఆకట్టుకున్న సుమలత వ్యాఖ్యానం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుమలత తన మాటలతో అందరి మన్ననలు పొందారు. ఆమె చక్కటి వ్యాఖ్యానంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమావేశంలో ఆమె వినోదాత్మక వ్యాఖ్యలు, భావోద్వేగ సంభాషణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. ప్రతి అంశాన్ని సరదాగా వివరిస్తూ, చూపరులను కార్యక్రమంలో నిమగ్నం చేయడంలో సుమలత ప్రత్యేకంగా నిలిచింది. ఆమె ప్రసంగం ప్రేక్షకులను మధురస్మృతులలోకి తీసుకెళ్లడమే కాకుండా, కార్యక్రమాన్ని మరింత ఉత్సాహవంతంగా మార్చింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రామచంద్ర, పూర్ణచంద్రం, బాలయ్య, సరస్వతి, రాధిక, నారాయణ, రమేష్, శివరాజ్, విద్యార్థులు సుమలత, నవీన, శ్రీకాంత్, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కల్పించాలి



మహిళల రక్షణలో 113వ స్థానం భారత దేశం

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా బాధ్యులు జగన్

నవతెలంగాణ-తూప్రాన్

మహిళా హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండలంలో పలు కళాశాలలో సెమినార్ కార్యక్రమాలను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా బాధ్యులు జగన్ మాట్లాడుతూ నిశ్శబ్ద రూపంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల అవుతున్నా చిన్నపిల్లలపై మహిళలపై హత్యలు ఆగడం లేదన్నారు. దేశంలో ప్రతీ 16 నిమిషాలకు ముగ్గురి మహిళలు అత్యాచారానికి గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.1981 నవంబర్ 25 తేదీ నుంచి మహిళ హింస వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నామని,నేటికీ 43 సంవత్సరాలు అవుతుందన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా లింగ వివక్ష కొనసాగుతుం దన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణగా రద్దీ వున్నా ప్రదేశాలలో సీసిటివిలు ,షీటీమ్స్ పోలిస్ నిగా వుండేలా చూడాలని కోరారు. మారుమూల గ్రామాలలో ఉన్నతాధికారులు మహిళల సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించాలని, మహిళలు స్త్రీ విద్యను నేర్చుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్తిక్, మండల ఉపాధ్యక్షులు శివాజీ, నాయకులు వినయ్,కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన నర్సారెడ్డి



మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గడప దేవేందర్ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో చేప పిల్లలను పెంచాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం పెద్ద చెరువు (ఊరచేరువు)లో ఆయన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సమక్షంలో తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని పెద్ద చెరువు (ఊరచెరువు) లో మత్స్యశాఖ అభివృద్ధి,స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీపై 1,54 వేల ఉచిత చేప పిల్లలను విడుదల చేశామన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు మరింత న్యాయం చేయాలని గతానికి మించి చేపపిల్లలను పంపిణీ చేస్తున్నామన్నారు. చేపలు అమ్ముకోవడానికి మత్స్యకారులకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు చేపల పెంపకంతో ఉపాధి లభిస్తుందన్నారు. చేపలను పట్టుకొని అమ్ముకునే కుటుంబాలకు జీవనోపాధి అవకాశం కలుగుతుందన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నామని, నియోజకవర్గం లోని అన్ని చెరువులలో చేప పిల్లలను విడుదల చేస్తామని తెలిపారు. మత్స్యసంపదను మత్స్యకారు లు పెంపొందించాలన్నారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. చేపలు పట్టే మత్స్యకారులు ప్రమాదవశాత్తు మర ణిస్తే మత్స్యకారుల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అందించే లోన్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లతో మాట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూంరెడ్డి, మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, నర్సోజి, రఘుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మత్స్య శాఖ ఏడి మల్లేశం, మత్స్యశాఖ జూనియర్ అసిస్టెంట్ నరేష్, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజుగౌడ్, నాయకులు ఉమర్, షరీఫ్, మత్స్యకారుల సంఘం నాయకులు, మత్స్యకారులు, గంగపుత్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రికవరీ అయిన సెల్ ఫోన్ అందజేత



నవతెలంగాణ-పాపన్నపేట

ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. సోమవారం వారికి ఠాణాలో మూడు సెల్ ఫోన్ లు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

శాస్త్రీయ సమాజం వైపు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



ఎస్సై సత్యనారాయణ

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజం వైపు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై సత్యనారాయణ,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. సోమవారం హవేలీఘనపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సర్దన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఐ సత్యనారాయణ, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుత్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను ఉప్పులేటి నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయానందు, శంకర్, వరప్రసాద్, ఇంచార్జి హెచ్‌ఎం పోచయ్య,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌కు చేరుకున్న మాలల మహాపాదయాత్ర



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-తూప్రాన్

2024 ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, మనువాద దళితుల్ని విభజించి ఓటర్లుగా చూస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. సోమవారం సాయంత్రం తూప్రాన్ పట్టణానికి చేరుకున్న మాలల మహా పాదయాత్ర తూప్రాన్ కు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంటరాని కులాలన్నింటిని కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్షత కోణంలో 341 ఆర్టికల్ లో విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.నేడు పాదయాత్ర ద్వార ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి మాల మహానాడు విస్తృత పర్యటన చేస్తుందన్నారు.న్యాయ వ్యవస్థ రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరమన్నారు.ఒక వర్గం పనికట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుత్రోవ పట్టిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో భైరీ రమేష్,సిద్ధంతుల కొండబాబు, బత్తుల లింగం,మన్నె బాబురావు, అశోధ భాస్కర్,ధార సత్యం, గోలి సైదులు,కనిగిరి రవికుమార్,సామల అశోక్ కుమార్, కౌన్సిలర్లు సత్య లింగం,మామిడి వెంకటేష్, ఏర్పుల రాంప్రసాద్, దొంతి రాజు, కోరబోయిన ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్,మరాఠి రాజు,జోగారి యాదగిరి,అంబేద్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు,మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్,నాయకులు, ఏర్పుల లక్ష్మణ్,కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్,చిట్టిమిళ్ల సత్యం, పర్స పోచేందర్,చిట్టిమిళ్ల అనిల్ కుమార్,ఎర్పుల రామ్ ప్రసాద్, ఎర్పుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగరాజు, ప్రసాద్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాసింపూర్ తండా నుండి తిప్పనగుల్ల గ్రామానికి బీటీ రోడ్డు కోసం రూ.1.60 కోట్లు, షౌకత్ పల్లి వడ్డెర కాలనీ రోడ్డుకు రూ.3.35 కోట్లు బీటీ రోడ్డు కోసం మంజూరైనట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. సోమవారం బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాలలో జరగని పనులను ఒక సంవత్సరంలోనే పూర్తి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచందర్ నాయక్, విట్టల్ నాయక్, సుభాష్, సేవ, గోపాల్, మాజీ ఎంపీపీ దెసెట్టి సిద్దరాములు, మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ధరావత్ రామచందర్, మండల పార్టీ అధ్యక్షులు దాత్రిక మారుతి, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెంకటేష్ గౌడ్, కొమ్మాట్రా బాబు, సుర రాములు, నార్లాపూర్ నాగరాజు, యాదగిరి, గరుగుల శ్రీనివాస్, బక్కన్నగారి లింగం గౌడ్, లస్మా గౌడ్, బాజ రమేష్, శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదు

నవతెలంగాణ - నార్సింగి : తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా శంకాపూర్ గ్రామానికి సంబంధించి రెవెన్యూ సంబంధిత ఒక ఫిర్యాదు అందిందని, దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ



ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

కాంగ్రెస్ నాయకులు కావేరిగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మహాపడిపూజ

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని అయ్యప్ప ఆలయంలో కాంగ్రెస్ నాయకులు కావేరి గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయంలో 17 మెట్లపై ఏర్పాటు చేసిన దీపాలను కావేరి గారి వెంకటరెడ్డి అయ్యప్ప గురు స్వాములు, వందల మంది అయ్యప్ప స్వాములు, ఆలయ పూజారుల సమక్షంలో వేదమంత్రాలతో దీపాలను వెలిగించారు. అనంతరం దీపారాధన చేసి, ప్రత్యేక అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులను వారిని సన్మానించారు.పూజ అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ మాజీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి,మెదక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్,కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్,జిన్నా భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,బానాపురం రాజు, నారాయణ గుప్తా,నర్సోజీ, రఘుపతి, కాంగ్రెస్ పార్టీ తూప్రాన్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ విశ్వరాజ్, ఉమర్,డీఎస్పీ వెంకటరెడ్డి, సిఐలు రంగకృష్ణ, మహేష్, ఎస్ఐ శివానందం,గురు స్వాములు చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్, బజారు రూపేష్,అంజగౌడ్,తిమ్మాపురం నర్సింలు,కమ్మరి రాజు, అంజా గౌడ్, చిట్టిమిల్ల నాగరాజు, అయ్యప్ప మాలధార స్వాములు, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ పెంచి మంజూరు చేయాలి

-ఎన్‌పీఆర్‌డీ జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.6000 పెంచి అమలు చేయాలని పెండింగ్లో ఉన్న కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. హామీ ఇచ్చి 12 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ప్రతినెల 5వ తేదీ లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి నిబంధన లేకుండా వికలాంగులందరికీ ట్రై సైకిల్స్ చార్జింగ్ మొబైల్స్, బండ్లు వినికిడి పరికరాలు ఇతర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ నాయకులు తస్నీరు సాయిలు, కొమరవెల్లి నరసింహులు, కోరే శ్రీనివాస్, మైసయ్య బాలలక్ష్మి, పుష్ప, మల్లికార్జున్, మధు, రాజయ్య, నవీన్, బాబు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షులు నర్సింలు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, పరిశుభ్రమైన పరిసరాలు మౌలిక వసతులు లేవని, సరిపడా బాత్రూమ్ లెట్రిన్లు కొరత తరగతి గదులు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి టైంలో నాసిరకం సరుకులతో న్యాత లేని ఆహారం పిల్లలకు అందిస్తున్నారన్నారు. పిల్లలకు సరిపడా సానిటేషన్, క్యాటరింగ్ కుకింగ్ వర్కర్స్ సరిగ్గా పని చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులకు సరైన భోజనం, నాణ్యమైన విద్య అందుటలేదని పేర్కొన్నాడు. ఈ విషయంలో ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని తెలిపారు. మెస్ డోర్లు లేక దోమల వాళ్ళ విష జ్వరాలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నిర్మాణం పూర్తయిన ఒపెన్ జీమ్

-గూడెంలో అందుబాటులోకి రానున్న ఒపెన్ జీమ్



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఒపెన్ జీమ్ పరికరాలు గత కొన్నెండ్లుగా వృథాగా ఉండడంతో 2024 అక్టోబర్ 17న నవతెలంగాణ దినపత్రిక వ్యాయామం చేసేదెలా..! శీర్షికతో వార్తను ప్రచురించింది. వార్తకు స్పందించిన సంబంధిత గుత్తేదారు ఒపెన్ జీమ్ నిర్మాణ పనుల చేపట్టి పూర్తి చేశారు. గ్రామస్థులకు త్వరలో ఒపెన్ జీమ్ అందుబాటులోకి రానుంది.

జిల్లా అథ్లెటిక్‌ల్లో మెరీడియన్ విద్యార్థులకు పథకాలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో మెరిడియన్ బ్రాంచ్-2 విద్యార్థులు పలు పథకాలను సాధించారని డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజ వేంకట్ రెడ్డిలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వకుల్ (స్టాండింగ్ జంప్) గోల్డ్ మెడల్, హర్షిత్ రెడ్డి (స్టాండింగ్ జంప్) సిల్వర్ మెడల్, శైరిన్ (300మీ రన్నింగ్ అండ్ లాంగ్ జంప్)కాంస్య పథకాలు సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ దినేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతు రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం

-బీఆర్‌ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

రైతు రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైయిందని బీఆర్‌ఎస్ సీనియర్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 తారీఖులోపు పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తానని ప్రజలకు మాటిచ్చిన సీఎం అందులో కనీసం సగం మంది కూడా రుణమాఫీ చేయకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు . ఇప్పటివరకు రుణమాఫీ కేవలం 47శాతం రుణమాఫీ మాత్రమే అని, ఇంకా 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందని తెలిపారు. అబద్దపు ప్రసంగాలు చేయకుండా పూర్తిస్థాయి రుణమాఫీ చేసి మిగతా 25 లక్షల మంది రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానాకాలం, యాసంగి రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామాలు మురికి కుపాలుగా మారయని ఎద్దేవా చేశారు

పామాయిల్ సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-అక్కన్నపేట

పామాయిల్ సాగు చేస్తే రైతుల అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి రాధా అన్నారు. సోమవారం కట్కూరు, అంతకపేట గ్రామాల్లో పామాయిల్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిగతా పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అత్యధిక దిగుబడి నిస్తుందన్నారు. ఈ పంట వేసుకున్న మొదటి మూడేండ్ల వరకు అంతర పంటలు కూడా వేసుకొని ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే పామాయిల్ సాగు వల్ల ఎలాంటి చీడపీడల బెడద ఉండదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలియజేశారు. ప్రభుత్వం కూడా పామాయిల్ పై సబ్సిడీ అందిస్తోందని తప్పకుండా రైతులు ఫామాయిల్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు అశోక్ రెడ్డి, రామచందర్, ఉప్పలయ్య, లింగ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నవతెలంగాణ -నంగునూరు

మరమ్మతు పనుల్లో భాగంగా నంగునూరు మండలములోని అన్ని గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సిద్దిపేట పట్టణ ఏడీఈ సుధాకర్ రెడ్డి, నంగునూరు ఏఈ మారుతి తెలిపారు. పాలమాకుల గ్రామంలోని 132 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. దీనికోసం నంగునూరు మండలంలోని అన్ని గ్రామాలకు మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు నంగునూరు మండలంలోని ప్రజలు, రైతులు, పరిశ్రమల విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నారుమడికి యాజమాన్య పద్ధతులు మేలు

- ఏఈఓ చంద్రప్రకాష్



నవతెలంగాణ-అక్కన్నపేట

వరి సాగులో నారుమడి ఎంతో ముఖ్యమైనదని, యాజమాన్య పద్ధతిలో నారుమడి వేయాలని జనగామ వ్యవసాయ విస్తరణ అధికారి చంద్ర ప్రకాష్ అన్నారు. సోమవారం రైతులకు నారు పోసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో నీటి లభ్యత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తొందరగా కోతకు వచ్చే వరిని సాగు చేసుకోవాలన్నారు. దీనికోసం జేజీఎల్ 24423 రకం విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమైనదని తెలిపారు. ఈ నారు సాగు చేస్తే కేవలం 120 నుంచి 130 రోజుల్లోనే పంట కోతకు వస్తుందని దీనివల్ల వడగళ్ల వాన నష్టం తప్పుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు, రైతులు, పాల్గొన్నారు.

కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

-కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై బీఆర్‌ఎస్ నేతలు హైకోర్టులో వేసిన కేసు కొట్టివేత తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పాములపర్తిలో మాట్లాడుతూ అనర్హతపై స్వాధికారం స్పీకర్‌కు ఉంటాయని కోర్టు తేల్చి చెప్పిందన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని, ఇష్టానుసారం సంతలో పశువులను కొన్నట్టు ఎమ్మెల్యే, ఎంపీలను కొనుగోలు చేసింది. బీఆర్‌ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలను నడిపించే పెద్దలకు పాలనపరంగా హుందాతనం ఉండాలని, ప్రభుత్వం నడపాలంటే పునర్నిర్మాణం కోసం ఫిరాయింపులు చేసుకోవచ్చని నిసిగ్గుగా అప్పుడు కేసీఆర్ మాట్లాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తూ ముందుకెళ్తుందన్నారు. ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాన్ని రేవంత్ రెడ్డి రోజుకు 16 గంటలు పనిచేస్తూ, తమ సహచర మంత్రులతో పనిచేయిస్తు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నారని వివరించారు. 100 రోజుల్లోనే రైతుల రుణ మాఫీ చేసి చూపించిన ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. టీచర్, పోలీసు కొలువులు, గ్రూపు1, గ్రూపు2, గ్రూపు 3, ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ప్రజా పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు మనుకోవాలన్నారు

నేడు ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల సమావేశం

నవతెలంగాణ-నంగునూరు :మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు నంగునూరు మండల కేంద్రంలోని శ్రేష్ట ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల సమావేశం జరుగుతుందని నంగునూరు మండలం ఇంచార్జి ఆరెపల్లి కనకయ్య మాదిగ, మండల నాయకులు కందికట్ల రాజు మాదిగ, సుండు నరసింహులు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన మండల కమిటీని ఎన్నుకోంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ మల్లిగారి యాదగిరి మాదిగ, పెరిక పరశురాములు, కృష్ణలు హాజరవుతారన్నారు. నంగునూరు మండలంలోని ప్రతి గ్రామము నుంచి కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిప్పు పెడితే..ముప్పే..

- వరి పంట అవశేషాలను కాల్చితే ప్రమాదం
- కలియ దున్నే పద్దతి అవలంభించాలని అధికారుల సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టితే..పర్యావరణానికి ముప్పెనని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే భూమిలోకి వేడి సుమారు సెంటిమీటర్ లోతు వరకు వ్యాపిస్తుంది. దీనివల్ల భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుంచి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరల్లో తేమ ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది. వరి పంట అవశేషాలను నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి సుమారు టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతం యూరియా, 4 శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుంది. సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరుగుతాయి. ఒకసారి పంట అవశేషాలను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్ల వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మృత్యువాత పడుతాయని అధికారులు సూచించారు.

గతంలో వరి గడ్డిని కోసి గడ్డి వాములు గా దాచుకొని పశువులకు మేతగా వాడుకునేవారు. కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరగడంతో..పైపైనే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాకుండా పోతున్నాయి. గడ్డిని వదిలి వేసి తర్వాత పంట వేసుకు నేందుకు పంట అవశేషాలను రైతులు కాల్చడం చేస్తు న్నారు. దీంతో వరి పంట కోత అనంతరం పంట అవ శేషాలకు నిప్పు పెడితే..భూమితో పాటు పర్యావరణానికి ముప్పెనని వ్యవసాయ శాఖ అధికా రులు హెచ్చరిస్తున్నారు.

-కలియదున్నితే భూమి సారవంతం

వరిపంట అవశేషాలను రోటవేటర్‌తో కలియ దున్నడం వల్ల చిన్న చిన్న ముక్కలుగా మారుతోంది. రెండు బస్తాల సూపర్ ఫాస్పేట్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుంది. దీంతో సుమారు 10 ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుంది. ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై రైతుల అవగాహన కలిగి నేలలో కలియ దున్నే పద్దతి అవలంభిస్తే భూమి సారవంతం పెరిగి దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

భూసారానికి ప్రమాదం..



రైతులు పంట అవశేషాలకు నిప్పుపెట్టి బూడిద చేస్తున్నారు. దీంతో భూమిలో పంటకు ఉపయోగపడే క్రిమి, కీటకాలు కూడా చనిపోయి భూసారానికి ప్రమాదకరంగా మారి పంటలకు తీవ్ర నష్టం కలుగుతోంది. వరి కొయ్యలను కాల్చితే సేంద్రియ కర్బన శాతం పెరిగి గాలిలో చేరి కాలుష్యం ఏర్పడుతోంది. వరి కొయ్యలకు కాల్చకుండా పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా కలియదున్నాలి.

-సంతోష్, వ్యవసాయ శాఖాధికారి, బెజ్జంకి

నిప్పు పెడితే అనర్థాలు అనేకం..



వరి పంట అవశేషాలకు నిప్పు పెడితే అనేక అనర్థాలకు దారి తీస్తుంది. వరి మొదళ్లలో నత్రజని, భాస్వరం, పొటాషియంతో పాటు సూక్ష్మజీవులు ఉంటాయి. మొదళ్ల కాల్చితే పోషకాలు నేలలో కలవకుండా మంటలకు మాడిపోతాయి. రైతులు ఆశించిన మేర పంట దిగుబడి రాదు. తరచుగా గడ్డి కాల్చే పొలాలు కోతకు గురవుతుంటాయి. నేలపై ఉండే సారవంతమైన పొర కొట్టుకుపోతుంది. గడ్డిని తిని బతికే కీటకాలు, పశువులకు ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంది. రైతులు పంట అవశేషాలను కాల్చకుడా కలియదున్నే పద్దతి అవలంబించాలి.

-సాయి చరణ్, ఆత్మాధికారి,బెజ్జంకి.

భూ నిర్వాసితులను ఆదుకోవాలి

- ఫోన్‌లో కలెక్టర్ హామీ

నవతెలంగాణ-సిద్ది పేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కొండపోచమ్మ సాగర్ మామిడియాల భూ నిర్వాసితులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన మాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు. ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలో అనర్హులైన చాలా మందికి ప్యాకేజీలు ఇప్పిచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయబద్ధంగా మాకు కచ్చితంగా రావలసిన ప్యాకేజీలు ప్రభుత్వ ఇప్పించాలని అన్నారు. గ్రామం ఖాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము ఖాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదన్నారు.

ఫోన్‌లో జిల్లా కలెక్టర్ హామీ

ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌ను కొండపోచమ్మ సాగర్ నీర్వాసితులు సంప్రదించగా ఆయన మాట్లాడుతూ మీకు రావాల్సిన న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని దానికోసం కొంత సమయం వేచి ఉండాలని అన్నారన్నారు.



సాదాసీదాగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సిద్ది పేట

సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శాఖలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎజెండాలో మొత్తం 15 అంశాలను పొందుపరచగా వాటిని ఆమోదించారు. పలు సమస్యలను కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి పరిష్కరిజ స్తామన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్‌గా సిద్దిపేటలో విధులు నిర్వహిస్తున్న సతీష్ కుమార్‌కి కమిషనర్‌గా పదోన్నతి వచ్చిన సందర్భంగా పాలకవర్గం అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించరు.

పశుగణనకు సహకరించాలి

- పశువైద్య సహాయకులు ఉమానాయక్



నవతెలంగాణ-అక్కన్నపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 21వ అఖిల భారత పశుగణనను ప్రతి ఒక్కరు సహకరించాలని పశు వైద్య సహాయకులు ఉమానాయక్ అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పశుగణన సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 25న సర్వే ప్రారంభమైందని, 2025 ఫిబ్రవరి 25 వరకు సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆవులు, గేదెలు, గొర్లు, మేకలు, పందులు, కుక్కలు, పిల్లులు ఎలాంటి పెంపుడు జంతువులు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకారం అందించి పశుగణన రంగా పథకాల రూపకల్పనకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, పాల్గొన్నారు.

సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- గ్రామ రైతులు



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ మండలంలోని ప్రతి గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బెజుగామ రైతులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులు వడ్లు ఎక్కువగా సాగు చేయడం జరిగిందన్నారు. సన్న వడ్ల కొనుగోలు కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి స్పందిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల సంక్షేమం కోసం పాటుపడుదుతుందని రైతులకు వివరించారు. రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించడం జరిగిందన్నారు. రైతులు సన్న వడ్లు సాగు చేయడం జరిగిందని వెంటనే గ్రామంలో ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారని తెలిపారు. త్వరలోనే గ్రామ గ్రామాన సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బెజగామా రైతులు సత్తయ్య, మల్లయ్య, శివలింగం, భాస్కర్, తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నరిగే సత్తయ్య (70) ఇటీవల మృతి చెందాడు. సోమవారం బీఆర్‌ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నరిగే కరుణాకర్, నరిగే కనకయ్య, నరిగే మల్లేశం, మహేష్, తదితరులున్నారు.



కోనమైన మదారి కుటుంబానికి

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కోనమైన మదారి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. సోమవారం మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు మ్యాకల శ్రీనివాస్, బాలస్వామి, నర్సింలు సదుల్లా, తదితరులున్నారు.

మహిళల రక్షణ ప్రతీఒక్కరి బాధ్యత


- -ప్రిన్సిపల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని



నవతెలంగాణ-మిరుదొడ్డి

మహిళలపై దాడులు, అఘాయిత్యాల నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితాలు పూర్తిస్థాయిలో కనిపించడం లేదని, మహిళల రక్షణ ప్రతీఒక్కరి బాధ్యతని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం (నవంబర్ 25) నుంచి మానవ హక్కుల దినోత్సవం (డిసెంబర్ 10) వరకు ఈ అంతర్జాతీయ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. మహిళలు, బాలికలపై హింసను దాని అన్ని వ్యక్తీకరణలలో నిరోధించడం, నిర్మూలించడం దీని ప్రధాన లక్ష్యము అన్నారు. మహిళ మహిళ హింసను నిర్మూలనా దినోత్సవాన్ని సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా " మగువా ఓ మగువా " అనే పాటపై విద్యార్థుల ప్రదర్శించిన స్కిట్ పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్త్రీల హక్కులు, స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం, బాలిక శిశు సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వి వెన్నెల కు అభినందనలు



నవతెలంగాణ -రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్‌గా ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు డాక్టర్ జి. వి వెన్నెల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసున్నట్లు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ వెన్నెల నివాసంలో కలిసి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి శుభ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుడిగా జనం కోసమే జీవించిన ప్రజా యుద్ధనౌక గద్దరన్న కూతురు డాక్టర్ జి. వి వెన్నెల కు సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ పదవి ఇవ్వడం ద్వారా యావత్ తెలంగాణ కళాకారులందకి దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు.కళాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తూ కళాకారుల చేత తెలంగాణ చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్లడానికి వెన్నెలక్క కృషి చేయాలని ఆశిస్తూ ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తిష్టవేసిన ప్రభుత్వ హాస్టల్ సమస్యలు

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

జిల్లా వ్యాప్తంగా వున్న ప్రభుత్వ గురుకుల, కేజీబీవీ, సంక్షేమ హస్టళ్ళు, ఎస్.యంచ్ తదితర హస్టల్‌లలో సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిద్దిపేట్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నందు రెవెన్యూ అడిషినల్ కలెక్టర్‌కి డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర పేద వర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న హస్టల్‌లో సమస్యలు తిష్టవేసయన్నారు. హస్టల్‌లో, విద్యాలయాలలో కనీస సదుపాయాలు కరువై నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపావడంతో టిచర్ల, వార్డెన్ , ప్రవెట్ కాంట్రాక్టర్ల లదే ఇష్టారాజ్యాంగా మారడంతో పిల్లలు తమ సమస్యల పరిష్కారానికి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితికి నెట్టబడుతున్నారు. కిటికిలకు దొమతెరలు లేక, బాత్ రూంకు డోర్లు సరిగ్గా లే, ప్రహరి గొడలు లేక పందులు, కుక్కలు, పాములు స్వైరా విహారం చేస్తున్న పరిస్థితి గజ్వేల్ ఎస్టీ హస్టల్‌లో నెలకొందన్నారు. ఇకనైన ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షను విడనాడి ప్రభుత్వ హస్టల్‌ల్లో వసతులను మెరుగుపరిచి నాణ్యమైన విద్యాబోధన చెయాలన్నారు. ప్రభుత్వ యాంత్రంగం స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కొరారు.

ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందించాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రజలకి విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు కావాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించినారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి ఇల్లు భూమి ఈ సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు . 1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి. 2) నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలన్నారు.3) ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి. 4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. పథకాలకు మహాత్మ పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. ఆ దిశ గా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు చందు, నాయకులు వేముల ప్రసన్న, డిబి రాజు, జుర్రు సుధాకర్ యాదవ్ వద్దిరాల సతీష్, మహంకాళి పాల్గొన్నారు.

మండలంలో ట్రాక్టర్ బ్యాటరీల వరుస దొంగతనాలు

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు మండలంలోని మర్మముల గ్రామంలో రెండు ట్రాక్టర్ బ్యాటరీల చోరీ వరుస దొంగతనాలతో రైతులు బెబ్బెలు. ఆ గ్రామంలో రెండు ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి ఒక ట్రాక్టర్ బ్యాటరీని ధ్వంసం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన డాకూరి తిరుపతిరెడ్డి, బంజారా గ్రామానికి చెందిన చిగుళ్ల లక్ష్మణ్, లకు చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అదే విధగా మర్మముల గ్రామానికి చెందిన పెద్దవుట్ల బాల్ రెడ్డి, ట్రాక్టర్ బ్యాటరీ రాకపోవడంతో దొంగలు బ్యాటరీని ధ్వంసం చేసి వదిలి వెళ్ళినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామానికి పక్కనే ఉన్న లద్నూరు గ్రామంలో బెడద సత్తయ్య, కు చెందిన ట్రాక్టర్ బ్యాటరీని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో ట్రాక్టర్ బ్యాటరీల వరకు దొంగలు చోరీ చేస్తున్నట్లు రైతులు తెలిపారు. పోలీసుల నిఘా వైఫల్యం తోటే వరుస దొంగతనాలు జరుగుతు న్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.



ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్
నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అర్జిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణికి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 62 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాలుస్తే రైతులకు నష్టమే

-మద్దూరు వ్యవసాయ విస్తరణ అధికారి రాజు
నవతెలంగాణ-మద్దూరు



వరి కొయ్యలను కాలుస్తే రైతులకు నష్టం జరుగుతుందని మద్దూరు ఏఈఓ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొయ్యల దగ్ధంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం ద్వారా భూమికి, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు మిత్ర పురుగులు చనిపోతాయనీ తెలిపారు.పర్యావరణ నష్టం ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. వరికొయ్యలను కాల్చకుండ భూమిని కలియ దున్నడం వలన సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరుగుతుందని తద్వారా దిగుబడులు కూడా పెరుగుతాయని రైతులకు సూచించినట్లు తెలిపారు. వరి అవశేషాలను కుళ్ళింప చేయడానికి ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 15 కిలోల యూరియను వరి కొయ్యలపై చల్లి నీటి తడులు ఇవ్వడం ద్వారా 20-30 రోజుల్లో అవశేషాలు కుళ్ళి సేంద్రియ పదార్థంగా మారి భూసారం పెరుగుతుందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి అంత్యక్రియలు

నవతెలంగాణ-కొండపాక



దొమ్మట మాజీ ఎమ్మెల్యే దొమ్మట రామచంద్రారెడ్డి ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు సోమవారం కొండపాకలో అశ్రునాయనాల మధ్య నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందాడు. ఆయన భౌతిక ఖాయానికి మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య ప్రశాంత్, నూనెకుమార్, రాగల దుర్గయ్య, రామకృష్ణారెడ్డి, మహిపాల్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిరుదొడ్డి



మండలం అల్వాల, గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ చారి గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చారి కుటుంబాన్ని, కాస్లాబాద్ గ్రామంలో ముత్యాల భూపాల్ పితృ యోగం కావడంతో ఆయనను, అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ మల్లేశం గౌడ్ ఇటీవల తేనెటీగల దాడితో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పంజాల కవితా శ్రీనివాస్ గౌడ్, తోట కమలాకర్ రెడ్డి, అంజిరెడ్డి, నగర రవి మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, చుక్క శ్రీనివాస్, భాస్కరాచారి, తుమ్మల బాలరాజు, భైరయ్య బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక సందర్శన

-కేజీబీవీని పరిశీలించిన కలెక్టర్ మనుచౌదరి
నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని కేజీబీవీని కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను సోమవారం పరిశీలించారు. విద్యార్థినీలతో కలెక్టర్ మాట్లాడి బోధన, బోజన వివరాలడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన బోజనం అందిచాలని సిబ్బందికి సూచించారు.
సర్వే వివరాల నమోదు పరిశీలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాల ఆన్ లైన్ నమోదు విధానాన్ని కలెక్టర్ మను చౌదరి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవంబర్ నెల చివరి వరకు వివరాల నమోదును ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎంపీడీఓ ప్రవీణ్,ఎంపీఓ మంజుల పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



చదువుతోపాటు విద్యార్థులు ఆటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపల్ కాటరాయప్ప అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయి కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలు నిర్వహించరన్నారు. ఈ పోటీల్లో ఏం.సాయి చరణ్ పదో తరగతి విద్యార్థి బాలుర అండర్ 17 -74 బరువులో రాష్ట్రస్థాయి నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. బాలికల విభాగంలో ఈక్ర ఫాతిమా -40 బరువు విభాగంలో నాలుగో స్థానాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు మండల పరిధిలోని ఓ మైనర్ బాలికపై కొమురవెల్లికి చెందిన ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడడంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం. దూరపు బంధువైన బాలికను ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి లోబర్చుకోవడంతో ఆ బాలిక గర్భం దాల్చింది. విషయం తెలుసుకున్న తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

గాయపడిన వజీర్‌ను పరామర్శించిన హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



ఇటీవల ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 30వ వార్డ్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్‌రావు పరమర్శిం చారు. తన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెల్సుకున్నారు. ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు.

నిధుల మంజూరీపై హర్షం

నవతెలంగాణ-బెజ్జంకి



మండలాభివృద్ధికి రూ.2.53 కోట్లు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరీ చేసి విడుదల చేయడం ఆనందనీయమని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధికి నిధుల మంజూరీకి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన రత్నాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

గాగీల్లపూర్‌లో కొండ చిలువ కలకలం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ ఎస్సీ కాలనీలో కొండ చిలువ సంచరించడం సోమవారం కలకలంరేపింది. కాలనీలోని కొండ చిలువ సంచారాన్ని గమనించిన యువకులు, మహిళలు భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు యువకులు కొండ చిలువను హతమార్చారు.

తెలుగు విశ్వ విద్యాలయ ఆర్థిక సాయం

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రముఖ కవి, బాల సాహిత్య రచయిత అమ్మన చంద్రారెడ్డి చిన్నారి బాలల కోసం రచించిన పసిడి పలుకులు (బాల గేయాలు) అను గ్రంథానికి ప్రతిష్ఠాత్మక పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు అట్టి పుస్తక ప్రచురణ కొరకు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయ అధికారులు ఈ మేరకు ఉత్తర్వులు పంపించారని తెలిపారు. ఈ సందర్భంగా తోటి కవులు చంద్రారెడ్డిని అభినందించారు.

దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టలో హరీశ్‌రావు

నవతెలంగాణ-కొండపాక



కుకునూరు పల్లి మండల పరిధిలోని ముద్దపూర్ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అమరేందర్ నూనె కుమార్ మల్లం ఐలయ్య భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమీక్ష

- జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి డాక్టర్.పాల్వన్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని 'ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులకు ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపైన సోమవారం జిల్లా కార్యాలయంలో(ఐడీఓసీ) సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, (ఆర్‌బీఎస్‌కే) రాష్ట్రీయ బాల బాలికల స్వస్థ కార్యక్రమాన్నిలో భాగంగా అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పాఠశాలలో నీ 5వ, 6వ, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, డిసెంబర్ 10 వరకు పిల్లలకు, స్క్రీనింగ్ నిర్వహించాలని అందులో భాగంగా హెచ్‌బీ టెస్టులు, చేయాలన్నారు. తీవ్రమైన పోషకారా లోపంతో గుర్తించిన పిల్లలను జిల్లాలోని ఎన్ఆర్సి నేషనల్ రియాబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలని తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు టార్గెట్‌ని పూర్తిచేయాలని నిర్ణయించగా, డీఎంహెచ్వో డిసెంబర్ 10 వరకే ముగించి జిల్లాను ఆదర్శంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. హాస్టల్లను సందర్శించాలని అందులో వంటశాలను, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత వంట పాత్రల శుభ్రత ఆహార ధాన్యాల నిలువలకు సంబంధించి పర్యవేక్షించాలని, ఫుడ్ హాండ్ లెర్స్, ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు, అవసరమున్న , చలి తీవ్రత గురించి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సమయ పాలన పాటించాలని పాటించని వారిపైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీకల, పిఓసిహెచ్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ సుధీర్ నోడల్ ఆఫీసర్ ఆర్‌బీఎస్‌కే, ఫార్మసిస్టులు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మృతుల అంతక్రియలో పాల్గొన్న హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి మృత దేహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పూలమల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిన్నకోడూరు మండలం గోనేపల్లి గ్రామానికి చెందిన కూర రవీందర్ రెడ్డి మృతి చెందగా అంత్యక్రియల్లో పాల్గొని, మృత దేహానికి పూల మాల వేసి నివాళ్ల అర్పించారు. అదే మండలానికి చెందిన మల్లారం గ్రామ మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు తిరుపతి రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. సిద్దిపేట పట్టణ 2 వ వార్డ్ కౌన్సిలర్ నాయిని చంద్రం తల్లి మృతి చెందగా అంత్యక్రియల్లో పాల్గొని, మృత దేహానికి పూల మాల వేసి నివాళ్ల అర్పించారు. కౌన్సిలర్ చంద్రంను ఓదార్చారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఉద్యమకారుడు, పార్టీ సీనియర్ నాయకులు సాకి గాంధీ తండ్రి ఆశయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి పూల మాల వేసి, నివాళ్ల అర్పించారు. గాంధీని ఓదార్చారు.

ఏకగ్రీవంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) సిద్దిపేట జిల్లా నూతన కమిటీని సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన 5వ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్ హాజరై ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరీక్షలకుడిగా టీ .లక్ష్మారెడ్డి, ఎన్నికల అధికారిగా ఏ వెంకట్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మహాసభకు హాజరైన ప్రతినిధుల నుంచి 81 మంది ప్రతినిధులతో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. రెండేండ్ల పాటు ఈ జిల్లా కమిటీ పనిచేస్తుందని వారు తెలిపారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ వలిహమ్మద్, తప్పెట్ల యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా యాదగిరి, మహేశ్వరి, కోశాధికారిగా కృష్ణ, జిల్లా కార్యదర్శులుగా వెంకటకిరణ్, ప్రశాంత కుమార్, చంద్రారెడ్డి, యాదయ్య, నిర్మల, కనకరాజు, రవీందర్, రాంచంద్రం, శివలింగం, ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. వీరితోపాటు 12 మంది ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద న్నారు. జిల్లా కమిటీ చేత, జిల్లా ఆఫీస్ బేరర్ల చేత టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు కృషి చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను నిరంతరం పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో కొనసాగే సంఘంలో పనిచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి హాజరైనటువంటి టీఎస్ యూటీఎఫ్ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో నైపుణ్యం

- మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సైంటిఫిక్ మెథడ్ అభివృద్ధి చెందుతుందని, దీంతో అన్ని రంగాలలో నైపుణ్యం పెరుగుతుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ ఆమె మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అనేది చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఇందులో దాదాపు 180 కి పైగా ప్రాజెక్టులు నిర్వహించడం జరిగిందని ,హార్ట్ సిస్టంగాని, వేస్ట్ మెటీరియల్ ఏ విధంగా ఉపయోగించుకోవాలని, సోలార్ సిస్టం ఇలా చాలా రకాల తెలుగు, హిందీ, మ్యాస్, సైన్స్, ఇంగ్లీష్, సోషల్‌కి సంబంధించినవి కంప్యూటర్కు సంబంధించినవి విద్యార్థిని ,విద్యార్థులు అందరూ చేసి చక్కగా వివరించడం పై అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఆయిలేని అనిత రెడ్డి, వార్డు కౌన్సిలర్ పున్న లావణ్య సదనందం, ప్రిన్సిపాల్, పాఠశాల చైర్మెన్ రాజేందర్ సెక్రటరీ, కరస్పాండెంట్ శైలేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోహెడ



నిరుద్యోగుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఆశావాహ ఎమ్మెల్సీ అభ్యర్థి నాంత బాద్ జనార్ధన్ అన్నారు. సోమవారం మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో పలువురు పట్టభద్రులను, విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రులకు భీమా సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే ప్రయివేట్ ఉద్యోగస్తులకు ఉద్యోగం కల్పించడం కోసం పనిచేస్తానని, యువత రాజకీయాల్లోకి రావాలని ధృడ సంకల్పాన్ని కలిగి పట్టభద్రులంద రు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ప్రయివేట్ ఉద్యోగ బాధ్యత కల్పించే విధంగా కృషి చేస్తానని, జీవో 29, 317 రద్దు చెసేందుకు శాసన మండలిలో ప్రశ్నించడానికి పాటుపడ తానని తెలిపారు. పట్టభద్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు

- జిల్లా ఇన్చార్జి మంత్రికి, జిల్లా మంత్రికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలంకు రూ.70 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తికాక ముందే రాష్ట్ర మంత్రుల, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులను కేటాయించడం సంతోషకర మన్నారు.ఈ నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, అంగన్వాడీ బిల్డింగ్ కోరకు మంజూరు చేశారన్నారు. భూంపల్లి గ్రామానికి రూ.20 లక్షలు, తాళ్లపల్లి గ్రామానికి రూ.20 లకలు, ఖాజీపూర్ గ్రామానికి రూ.10 లక్షలు, బేగంపేట గ్రామానికి రూ.5 లక్షలు, వీరారెడ్డిపల్లి గ్రామానికి రూ.5 లకలు సీసీ రోడ్లు, డ్రైనేజీకి మంజూరు ఇచ్చినారు అని తెలిపారు. అలాగే తాళ్లపల్లి గ్రామానికి అంగన్వాడీ బిల్డింగ్‌కు రూ.8 లక్షలు, చిట్టాపూర్ స్కూల్ శానిటేషన్‌కు రూ.2 లక్షలు, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ఎల్లనగారి సురేందర్ రెడ్డి, ఉద్దమారి సతీష్ పాల్గొన్నారు.

గ్రాస్ రూట్ లెవల్ సమస్యలపై కృషి చేయాలి

నవతెలంగాణ-ములుగు



యూనివర్సిటీకి పరిశోధనలు వెన్నెముక , రైతుల గ్రాస్ రూట్ లెవల్ సమస్యలపై శాస్త్రవేత్తలు విస్తృతంగా కృషి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి అన్నారు. సోమవారం ములుగులోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రైమాసిక సమావేశంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, అధికారులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రైతులను ఆదుకోవడంలోనే ఉత్తమ సంతృప్తి లభిస్తుందని అధికారులతో జరిగిన సమావేశంలో వీసీ తెలిపారు. విద్యార్థుల స్టార్టప్‌లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్లు ఉద్యానవన పంటలపై అధునాతన పరిశోధనలపై దృష్టి సారించాలి. ప్రభావవంతమైన ఫలితాల కోసం శాస్త్రవేత్తలు కూడా బృందంలో పనిచేయాలని సూచించినట్లు వైస్ ఛాన్సర్ డా॥ రాజి రెడ్డి తెలిపారు. సమావేశంలో యూనివర్సిటీ అధికారులు, అసోసియేట్ డీన్స్ పాల్గొన్నారు.

పందులను చోరీ చేసిన నిందితుల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఏసీపీ

నవతెలంగాణ-కొండపాక



జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పందుల కొట్టం నుంచి పందులను చోరీ చేసిన నిందితులను సోమవారం అరెస్టు చేసినట్టు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి వెల్లడించారు. కుకునూర పల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం తొగుట సీఐ లతీఫ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గజ్వేల్‌కు చెందిన పర్వతం నర్సింలు, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన నల్గొండ రాము, మేడ వీరన్న, నల్గొండ వీరన్న, గజ్వేల్ కి చెందిన దుప్పతి సాదుల్ల, నూనె రమేష్ లు కలిసి పందుల చోరీకి పాల్పడ్డారు. వీరు జిల్లాలోని పెద్ద గుండవెల్లి, మిట్టపల్లి, వర్గల్ , గౌరారం , అంగడి కిష్టాపూర్, కొడకండ్ల తదితర ప్రాంతాల్లో పందుల కుటుంబంలోని పందులను రాత్రిళ్ళు వాహనాల్లో వేసుకొని చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన పందులను సోమవారం వాహనంలో తరలిస్తుండగా కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీనివాస ఆధ్వర్యం లో పోలీసులు తనిఖీ చేయగా పట్టు పడ్డారు. వారి వద్ద నుంచి 13 పెద్ద పందులు, 20 చిన్న పందులు, రూ.75 వేల నగదు స్వాధీనం చేసుకొని గజ్వేల్ కు చెందిన పర్వతం నర్సింలు, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన నల్గొండ రాము, మేడ వీరన్న, నల్గొండ వీరన్న లనుఅరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు వివరించారు.

పోటా పోటీగా సీఎం క్రికెట్ కప్పు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో జరుగుతున్న సీఎం క్రికెట్ కప్పు టోర్నీలో వివిధ జట్లు పోటా పోటీగా తలపడుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం భీమ్ రావు యూత్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జట్టు గెలుపొందిందని, ఓబులాపూర్, ఎన్సాన్ పల్లి జట్ల మధ్య జరగగా ఎన్సాన్ పల్లి గెలుపొందిందని, కమ్మర్లపల్లి, గట్ల మల్యాల మధ్య జరిగిన మ్యాచ్లో కమ్మర్లపల్లి గెలుపొందిందని, యూనిటీ లెవెన్, ఇస్లాంపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇస్లాంపూర్ టీం గెలుపొందిందని తెలిపారు. పై మ్యాచ్‌ల్లో ప్రతిభ చూపిన వారికి ప్రముఖ న్యాయవాది రాజలింగం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అదించారు.

పశుగణనకు మండల ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-జగదేవపూర్



మండల వ్యాప్తంగా కొనసాగు తున్న పశు గణన కార్యక్రమానికి ప్రజలు సమాచారం అందించి సహక రించాలని మండల పశు వైద్యాధికా రిణి శ్వేత కోరారు. మండల కేంద్రం తో పాటు లింగారెడ్డిపల్లిలో జగదేవ పూర్ ప్రాథమిక పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశుగణనను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుం దన్నారు. ప్రతి రైతు తమ పాడి పశువుల పోగులు (ట్యాగ్) నంబర్లను అందుబా టులో ఉంచుకోవాలని కోరారు. మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారాన్ని తెలిపి, పశుగణ రంగ పథకాల రూప కల్పనకు సహకా రాన్ని అందించాలని అన్నారు. ఈ సర్వే 3 నెలలు ఉంటుం దన్నారు. ఈ సర్వేలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాల మిత్రలు కనక స్వామి, ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్ అధ్యాపకులపై ఆధారపడి ఉంది

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యార్థుల భవిష్యత్ కళాశాల అధ్యాపకుల పై ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి వచ్చే పిల్లలకు ఉన్నత విద్యా బోధన చేయవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను ఉన్నత శిఖరానికి ఎదగడానికి జూనియర్ కళాశాల ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కళాశాలలోని సమస్యలను మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే స్పంది స్తూ సమస్యలు పరిష్కరించేందుకు త్వరలోనే కృషి చేస్తానని తెలిపా రు. అనంతరం కళాశాలలో ఆట స్థలం అభివృద్ధి గురించి నిధులు కేటాయించాలని ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఆయన వెంట అధ్యాపకులు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలున్న చర్యలు తీసుకోవడం లేదు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట మున్సిపల్‌లో పని చేస్తున్న అధికారి అక్రమంగా పదోన్నతి పొందిన ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, తన వద్ద ఉన్న ఆధారాలు అధికారులకు అందించిన పట్టించుకోవడంలేదని ఆర్టీఐ కార్యకర్త షాదుల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అక్రమంగా పదోన్నతి పొందిన అధికారిని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల వెనుకేసుకొస్తున్నారని, చర్యలు తీసుకోకపోవడం నిరసిస్తూ డిసెంబర్ 15న సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమంగా పదోన్నతి పోంది ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటున్నా ఉన్నతధికారులు చూసి చూడనట్లు ఉండడం సిగ్గు చేటు అన్నారు. ఆ అధికారి అక్రమంగ పదోన్నతి పొందినట్టు తన దగ్గర ప్రతి ఒక్క ఆధారం ఉందని వాటిని జిల్లా కలెక్టర్ కే కాకుండా హైదరాబాద్ లోని హెడ్ ఆఫీస్ లో అందించానని తెలిపారు. అధికారిపై చర్యలు తీసుకోవడానికి తాత్సరం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అతని పై చర్యలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న జీతం రికవరీ చేసేదాకా అలాగే అక్రమంగా పదోన్నతి పొందినందుకు ఆయనపై, ఆయనకు సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేసేవరకు పోరాడుతానన్నారు.

డ్రోన్ దీదీ, డ్రోన్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-రాయపోల్ : మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో డ్రోన్ దీదీ, డ్రోన్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా పనిచేయడానికి కింద తెలిపిన అర్హత గల మహిళా సంఘ సభ్యులు నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. క్రింది అర్హతలు, ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 27లోపు మీయొక్క దరఖాస్తులను మండల మహిళా సమాఖ్య దౌల్తాబాద్ నందు ఇవ్వలన్నారు.అర్హతలు: 1) సంఘ సభ్యులు అయి ఉండవలెను.2) 18ఏండ్ల నుంచి 50ఏండ్ల లోపు ఉండాలి. 3) కనీస విద్యారత పదో తరగతి. 4) శిక్షణ కొరకు హైదరాబాదు లేదా ఇతర స్థలల్లో శిక్షణకు వెళ్లడానికి ఆసక్తి కలిగి ఉండవలెను. 5) డ్రోన్ తో ఎక్కడైనా పని చేయడానికి ఆసక్తి కలిగి ఉండలేన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- డీబీఎఫ్ ప్రధాన కార్యదర్శి బేగరు వేణు

నవతెలంగాణ-రాయపోల్



75 యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డీబీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారనే దళిత, బహుజనులకు విముక్తి లభిస్తుందని అలాంటి రాజ్యాంగం యొక్క ఫలాలు అట్టడుగు వర్గాల ప్రజల వరకు చేరాలన్నారు. 75 యేండ్ల రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోకసభ, రాజ్యసభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ సంయుక్త సమావేశాలు నిర్వహించి భారత రాజ్యాంగ స్ఫూర్తిపై చర్చించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కాలేజిలు, సంక్షేమ హస్టల్స్,రెసిడెన్షియల్ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల లో అందరూ రాజ్యాంగ పిఠిక ప్రతిజ్ఞ చేసేలా అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం అధికారికంగా నిర్వహించి, ఊరూర వాడవాడలా పండగ వాతావరణంలో నిర్వహించి బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమ వారసత్వాన్ని కొనియాడాలని సూచించారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో 'ఆదర్శ' ప్రతిభ

-4 పథకాలు సాధించిన విద్యార్థినీలు
నవతెలంగాణ-బెజ్జంకి



జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లేటిక్స్‌లో మండల ఆదర్శ విద్యాలయ విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్టు పీడీ కనుకారెడ్డి తెలిపారు. సోమ వారం జిల్లా అథ్లేటిక్స్ అసోషియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ పుట్‌లో నవ్య(బంగారు, వెండి పథకం), ప్రియ, హరిప్రియ కాంస్య పథకాలు సాధించారని కనుకారెడ్డి తెలిపారు. పథకాలను సాధించిన విద్యార్థినీలను ఇంచార్జ్ ప్రధానాచార్యులు సంగీత, బోధన సిబ్బంది అభినందించారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గ నిర్మాణం

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ ఎమ్మార్పీ ఎస్ నూతన కార్యవర్గ నిర్మా ణం చేపట్టినట్టు సోమ వారం మండల ఇంచార్జ్ చింతకింది పర్శరాములు తెలిపారు. గ్రామాధ్యక్షుడిగా తడ్కపల్లి రమేశ్, ఉపాధ్యక్షులుగా కల్లేపల్లి శ్రీను, తడ్కపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల సంపత్, కార్యదర్శులుగా బోయిని శ్రీనివాస్, తడ్కపల్లి సతీశ్, సహాయ కార్యదర్శిగా తడ్కపల్లి శ్రీపాల్, కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పర్శరాములు తెలిపారు. మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

